క్లుప్తంగా

నియామకం



మొగుళ్లపల్లి: కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన మండ రవిని నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి శనివారం తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి రవి కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా పృథ్వీ



భూపాలపల్లి రూరల్: యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బీర్తి పృథ్వీని ఎన్నుకున్నట్లు కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. శనివారం అంబేడ్కర్ సెంటర్‌లో పృథ్వీని యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తన ఎన్నికకు సహకరించిన గండ్ర సత్యనారాయణరావుకు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ పాణికి, పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డిలకు పృథ్వీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్, నాయకులు అంబాల శ్రీనివాస్, రజనీకాంత్, బడితల ప్రసాద్, చరణ్, మహేష్, రంజిత్, బుర్ర కార్తీక్, బీసీ నాయకులు గురజాల రవి, వెంకన్న, నాను తిరుపతి, మామిడి శ్రీకాంత్, కావేటి నరేష్, తోకల అరవింద్ తదితర యూత్ నాయకులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ




భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన పలువురు శనివారం తెలంగాణ నిర్మాణ పార్టీ చేరారు. నాగారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. తెలంగాణ నిర్మాణ పార్టీ తరపున నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయనున్న రవి పటేల్‌కు మద్దతుగా నిలుస్తామని పార్టీలో చేరిన కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అరుణ్, సమ్మయ్య, రంజిత్, రవి, చందు, బన్నీ, తిరుపతి, విష్ణు, చద్రన్న తదితరులు ఉన్నారు.

గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలింపు



మల్హర్: బైక్ మీద నుంచి ప్రమాదవశాత్తు కింద పడిన ఓ బాలుడి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ తన వాహనంలో శనివారం ఆస్పత్రికి తరలించారు. ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రారం గ్రామానికి చెందిన రమేష్ కుటుంబ సభ్యులతో కలసి బస్వాపూర్ నుంచి రుద్రారం వైపునకు బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో బైక్ అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో రమేష్ కుమారుడుకి గాయాలయ్యాయి. అటుగా వస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ హర్షిణి రాకేష్ గమనించి బాలుడిని, కుటుంబ సభ్యులను దగ్గరుండి తన వాహనంలో తీసుకెళ్లి భూపాలపల్లిలోని ఓ ఆస్పత్రిలో చేర్పించారు. బాలుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



కాటారం: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని బయ్యారం సమీపంలో జాతీయ రహదారి 353(సీ)పై శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రానికి చెందిన బొడ్డు బాపు ద్విచక్రవాహనంపై భూపాలపల్లి వైపు నుంచి కాటారం వస్తున్నాడు. ఈ క్రమంలో బయ్యారం సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయలపాలయ్యాడు. అటు వైపుగా వెళ్తున్న వాహనదారులు గమనించి ప్రైవేట్ అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. కాగా బాపు ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడిపోయిందా లేక ఏదైన వాహనం ఢీ కొట్టి వెళ్లిందా? అనే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



టేకుమట్ల: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భూపాలపల్లి రూరల్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయం అని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బట్టు కరుణాకర్ మాట్లాడుతూ.. వైఎస్సార్ 2004లో పాదయాత్ర నిర్వహించి బీద, బడుగు బలహీన, వర్గాలకు సంబంధించినటువంటి ప్రజల కష్టాలను తెలుసుకొని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. రైతులకు ఉచిత కరెంట్, రుణమాఫీ, పేద బడుగు బలహీన విద్యార్థులు కార్పొరేట్ విద్యను అందించడం కోసం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మట్టివాడ సురేష్, రాజు, కార్తీక్, మహేందర్, వినోద్, రాజు, ప్రవీణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: దివంగతనేత రాజశేఖరరెడ్డి వర్ధంతిని మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయి సంవత్సరాలు ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చిరంజీవిలా ఉన్న గొప్ప నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం, చేనేత విభాగం జిల్లా చైర్మన్ ఆడేపు సంపత్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, మండల నాయకులు లింగంపల్లి కిరణ్ రావు, పెరుమాండ్ల రాజు, పెరుమాండ్ల క్రాంతి, వైనాల యశ్వంత్, మండ నరేందర్, బొన్ల మహేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నునేటి రమేష్, యువజన కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కోల్గురి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పొంగి పొర్లుతున్న వాగులు



ఉధృతంగా ప్రవహిస్తున్న మహాముత్తారంలోని వాగు

మహాముత్తారం: మండలంలో శనివారం ఉదయం కురిసిన వర్షానికి వాగులు వంకలు పొంగిపొర్లాయి. కేశవాపూర్ సమీపంలోని పెద్దవాగు, మండల కేంద్రంలోని బుర్రవాగు ఉధృతంగా ప్రవహించింది. దీంతో మండల కేంద్రానికి వెళ్లడానికి రాకపోకలు నిలిచిపోయాయి. సాయంత్రం వరకు వర్షం తగ్గి వాగుల ఉధృతి తక్కువ కావడంతో రవాణా సౌకర్యం యథావిధిగా కొనసాగింది.

ఎమ్మెల్యేపై విమర్శలు సరికాదు



మాట్లాడుతున్న సంతోష్

టేకుమట్ల(రేగొండ): ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిపై బీజేపీ నాయకురాలు కీర్తిరెడ్డి లేనిపోని విమర్శలు చేయడం సరికాదని బీఆర్ఎస్ గోరికొత్తపల్లి మండల అధ్యక్షుడు మటిక సంతోష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో కీర్తిరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఖండిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నియోజవర్గంలో కుటుంబ పాలన చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రఘుసాలతిరుపతి రావు, మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ఎంపీటీసీ హమీద్, సర్పంచ్ అంబాల చందు, తదితరులు పాల్గొన్నారు.

సీడీపీఓకు సమ్మె నోటీస్ అందజేత



సమ్మె నోటీస్ అందజేస్తున్న నాయకురాళ్లు

కాటారం: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 11 నుంచి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ చేపట్టనున్న సమ్మెను పురస్కరించుకొని అంగన్‌వాడీ టీచర్లు అండ్ హెల్పర్స్ మహదేవపూర్ ప్రాజెక్ట్ సంఘం నాయకురాళ్లు శనివారం సీడీపీఓ రాధికకు ముందస్తు సమ్మె నోటీస్ అందజేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చే వరకూ సమ్మె కొనసాగిస్తామని పేర్కొన్నారు. వినతిపత్రం సమర్పించినవారిలో సంఘం నాయకురాళ్లు శ్రీలత రెడ్డి, సత్యవతి ఉన్నారు.

గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన



గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మండలంలోని నాగారం అటవీ గ్రామాన్ని శనివారం ట్రైనీ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. గ్రామంలో మౌలిక సమస్యలు ఏ విధంగా ఉన్నాయి.. తాగునీటి సమస్య, రోడ్లు తదితర వసతులపై అధికారులతో చర్చించారు. మిషన్ భగీరథ తాగునీరు సరఫరాపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేశారు. ట్రైనీ కలెక్టర్ వెంట ఎంపీఓ నాగరాజు, ఎంపీటీసీ వినోద సాయికుమార్, ఉపసర్పంచ్ మల్లేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాము తదితరులు ఉన్నారు.

తునికాకు బోనస్ చెల్లించాలని ధర్నా



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కూలీలు

ఏటూరునాగారం: తునికాకు బోనస్ నగదు చెల్లింపులో అటవీశాఖ అధికారులు, కల్లెదారులు ఇష్టానుసారంగా వ్యవహరించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయం ఎదుట నాయకులు, కూలీలు కలిసి ధర్నా చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంగా అర్హులకు బోనస్ డబ్బులు రాలేదన్నారు. ఫారెస్ట్ శాఖలో పనిచేస్తున్న వారి బంధువులకు, స్నేహితులకు అకౌంట్లో డబ్బులు వేయడం జరిగిందని ఒక్కొక్కరి పేరు మీద డబ్బులు రూ.20వేల నుంచి రూ. 90వేల వరకు వేశారని వాపోయారు. జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, ఉపసర్పంచ్ కర్ల అరుణ, మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్, ఇర్సవడ్ల కిరణ్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, సీనియర్ నాయకులు సాధనపెల్లి లక్ష్మయ్య, జిమిడా కల్యాణ్, గోగు నాగరాజు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సునీల్‌రెడ్డి

మహాముత్తారం: మండలంలోని నిమ్మగూడెం, యత్నారం, కనుకునూర్, రెడ్డిపల్లి, పెగడపల్లి, బోర్లగూడెం గ్రామాల్లోని సుమారు 200 మంది యువకులు, మహిళలు శుక్రవారం రాత్రి బీజేపీలో చేరారు. వీరికి మంథని నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల సునీల్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు సంపత్, మండల ఇన్‌చార్జ్ దుర్గం తిరుపతి, యువమోర్చా అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్, నాయకులు నవీన్‌నాయక్, సందీప్, అర్జున్, రమేష్, రాజబాపు, శ్రీను, అఖిల్, రమేష్ తదితరులు ఉన్నారు.

గ్రామ పంచాయతీలుగా చేయండి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పుష్పలత

పలిమెల: గిరిజన గూడేలను గ్రామ పంచాయతీలుగా చేయాలని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలత కోరారు. ఈమేరకు కలెక్టర్ భవేష్ మిశ్రా, జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షినిని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుష్ప మాట్లాడుతూ ప్రత్యేక గ్రామ పంచాయతీల ఏర్పాటుతో ఆదివాసీ, గిరిజనులకు స్వయం పరిపాలన చేసుకునే సౌలభ్యం కలుగుతుందని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

గిరిజన గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు కృష్ణారావు

మంగపేట: మండలంలోని పలు ఆదివాసీ గిరిజన గ్రామాల్లో వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మాపురం, చింతకుంట, పాలాయిగూడెం, వాడగూడెం గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 127 మందికి వైద్యులు ముప్వ కృష్ణారావు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

అన్ని వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం



వెంకటాపురం(ఎం): కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మంజుల

వెంకటాపురం(ఎం): అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నాడని ఎంపీపీ బుర్ర రజిత, జెడ్పీటీసీ గై రుద్రమదేవి అన్నారు. మహిళా సంఘాల సహాయకుల (వీఓఏ) వేతనాలను పెంచినందుకు గాను శనివారం మండల కేంద్రంలో వీఓఏల జిల్లా అధ్యక్షురాలు శెట్టి మంజుల ఆధ్వర్యంలో వీఓఏలు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, మల్క రమేష్, పోశాల వీరమల్లు, మాడుగుల రమేష్, జాహీర్‌పాషా, రామిండ్ల రాజేందర్, కందారపు మధుకర్, చంటి భద్రయ్య, భాషబోయిన పోశాలు, ఎండీ.అల్లిమియా తదితరులు పాల్గొన్నారు.

వాజేడు: మండల పరిధిలోని వీఓఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు గతంలో ఇచ్చే గౌరవ భృతిని పెంచడం ద్వారా న్యాయం జరిగిందని తెలిపారు.



వాజేడులో..

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

వాజేడు: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై రమేష్ గ్రామస్తులకు సూచించారు. మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శనివారం పేరూరు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులను ఒక చోటుకు చేర్చి వారికి అవగాహన కల్పించారు. కొత్త వ్యక్తులు, అపరిచితులు వస్తే తమకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



మెగా రక్తదాన శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకులు



దాతలను సన్మానిస్తున్న సీఐ శివప్రసాద్

మంగపేట: రక్తదానం చేసిన వారు మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని సీఐ కాగితోజు శివప్రసాద్ అన్నారు. మండలంలోని జిల్లా సరిహద్దులోని భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చేయూత స్వచ్ఛంద సంస్థ, దుగినేపల్లి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సీఐ శివప్రసాద్ ఎస్సై నాగుల్‌మీరా ఖాన్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్, దుగినేపల్లి యూత్ అధ్యక్షుడు బత్తుల నంద కుమార్‌ను అభినందించారు. ప్రతి ఒక్కరూ రక్తాన్ని దానం చేయడం కర్తవ్యంగా భావించాలన్నారు. ప్రతి మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడం వలన ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణం కాపాడినవారవుతారని, దాతలు మానసికంగా, శారీరకంగా, ఆరోగ్యంగా ఉంటారన్నారు. రక్తదానం అవశ్యకత, యువత రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా పాటించాల్సిన జగ్రత్తలపై అవగాహన కల్పించారు. 45 సార్లు రక్త దానం చేసిన బిల్లం ప్రసాదరావు, 25 సార్లు చేసిన సాయి బాబును యూత్ ఆధ్వర్యంలో సన్మానించారు. శిబిరంలో 89 యూనిట్ల రక్తాన్ని దానం చేయగా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ భద్రాచలానికి 50 యూనిట్లు, ఏటూరునాగారం బ్లడ్ బ్యాంక్‌కు 39 యూనిట్ల రక్తాన్ని అప్పగించినట్లు నిర్వాహకులు తెలిపారు. దుగినేపల్లి గ్రామ యూత్, ఆటోయూనియన్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ములుగు: జిల్లా కేంద్రానికి చెందిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్ తల్లి మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి శనివారం పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నివాళి

కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్ తల్లి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్ కుమార్, ఎంపీటీసీ తిరుపతి రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవ్ సింగ్ తదితరులు ఉన్నారు.

పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహమ్మద్ శనివారం గోవింద్‌నాయక్ కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం గోవింద్‌నాయక్ తల్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

సమర్థవంతంగా చేపట్టాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సంధ్యారాణి

ఏటూరునాగారం: ఓటరు నమోదు ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టాలని తహసీల్దార్ సంధ్యారాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో పోలింగ్ బూత్‌లో విధులు నిర్వర్తిస్తున్న బీఎల్ఓల వద్ద నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఫాం 6, ఫాం 7, ఫాం 8లపై ఆరా తీశారు. నేడు కూడా స్పెషల్ డ్రైవ్ ఉందని, వారికి కేటాయించిన బూత్‌లలో ఉండాలన్నారు. ఓటరు నమోదు మరింత వేగవంతం చేయాలని, టార్గెట్లను పూర్తి చేయాలని ఆదేశించారు.